

కెరటం నా ఆదర్శం
లేచి పడుతున్నందుకు కాదు,
పడినా లేస్తున్నందుకు...


Dr.PRK

# పవర్

పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప



రామకృష్ణ హాస్పిటల్స్
పక్షవాతం, డిస్క్ సమస్యలు,
నడుమునొప్పి
మెడ నొప్పులకు
పూర్తి చికిత్స కలదు.
నిరుపేదలకు ఉచిత వైద్యం

రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్
విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ
సెల్: 9849485100



సంపుటి : 01 సంచిక : 353 | గురువారం 1 అక్టోబర్ 2026 | పేజీలు : 4 | వెల : 4


# సిరిసిల్లను ఉరిసిల్లగా మార్చారు

## సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

### జెండా ఎగురవేసిన మొనగాడికి మంత్రి పదవి

- గజ్వేల్ గడీ కూల్చినట్లే సిరిసిల్ల గడీని కూల్చేస్తాం
- భవిష్యత్తులో మంత్రివర్గంలోకి తీసుకుంటా..
- సిరిసిల్ల ప్రజల గురించి ఏనాడైనా ఆలోచించిందా
- తెలంగాణ ఉద్యమం, ప్రజల ఓట్లతో రాజకీయ లబ్ది
- కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు కూడబెట్టుకున్నారు
- సిరిసిల్ల ప్రజాపాలన బహిరంగ సభలో సీఎం





**సిరిసిల్ల, పవర్ న్యూస్**

గజ్వేల్ గడీ కూల్చినట్లే ఈసారి సిరిసిల్ల గడీని నేలమట్టం చేద్దామని కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కేసీఆర్ కుటుంబంపై సీఎం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గరుడ పక్షి దెబ్బ కాకి పిల్లకు ఏం తెలుసని ఎద్దేవా చేశారు. అమెరికా హోటళ్లలో ప్లేట్లు కడిగిన వ్యక్తికి తన విలువ ఎలా తెలుస్తుందని ఘాటుగా స్పందించారు. ఫామ్‌హౌస్‌లలో నిద్రపోయిన వారికి తన గురించి బాగా తెలుసని వ్యాఖ్యానించారు. సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. గత రెండున్నరేళ్ల పాలనలోనే సిరిసిల్ల అభివృద్ధికి రూ. 1,500 కోట్లు కేటాయించామని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేసిన నాయకుడిని మంత్రివర్గంలోకి తీసుకుంటానని ముఖ్యమంత్రి సంచలన ప్రకటన చేశారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు ఏమీ చేయకుండా టీవీ ఛానళ్లు, పత్రికలు, ఫామ్‌హౌస్‌లు, స్టార్ హోటళ్లు మాత్రమే సంపాదించుకున్నారని రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కరీంనగర్ కలెక్టరేట్ భవనాన్ని ఎందుకు పూర్తి చేయలేకపోయారని ..మిగతా 2లో



బీఆర్ఎస్-బీజేపీ మధ్య

# పొత్తు ఉండబోదు

### మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు

### నేను ముఖ్యమంత్రి అభ్యర్థిని కాదు

### రాష్ట్ర రాజకీయాలపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, పవర్ న్యూస్**

వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై తెలంగాణ రాజకీయాల్లో ఇప్పటి నుంచే చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. తాను ముఖ్యమంత్రి అభ్యర్థిని కాదని.. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ స్పష్టం చేశారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్ 2026లో ఆయన తెలంగాణ రాజకీయాలు, బీఆర్ఎస్ భవిష్యత్తు, బీజేపీతో పొత్తు, డీలిమిటేషన్, ఓటర్ల జాబితా సవరణ వంటి అంశాలపై మాట్లాడారు. తాను ప్రధాన రాజకీయ పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నందున వచ్చే ఎన్నికల్లో సీఎం అభ్యర్థి మీరేనా అని అడిగిన ప్రశ్నకు కేటీఆర్ స్పష్టంగా సమాధానం ఇచ్చారు. తాను ముఖ్యమంత్రి అభ్యర్థిని కాదని చెప్పారు. 2 ఏళ్ల తర్వాత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ స్వల్ప తేడాతో అధికారాన్ని కోల్పోయిందని చెబుతూ.. ప్రస్తుతం ప్రజలు గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, ముఖ్యంగా కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను ప్రస్తావిస్తూ అనే . ..మిగతా 2లో

# ఫార్మ్ 6 ఉపసంహరణ

### ఎస్ ఐ ఆర్ ముగిసిన ప్రాంతాల్లో అమలు

### తల్లితండ్రులు, తాతాల పేర్లు అవసరం లేదు... కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, పవర్ న్యూస్**

కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా ఓటర్లకు ఊరటనిచ్చే కీలక నిర్ణయం తీసుకుంది. సర్ ప్రక్రియ ముగిసిన ప్రాంతాల్లో ఫారం-6 ఆన్‌లైన్ దరఖాస్తుల నుంచి 'ఎస్ ఐ ఆర్ డిక్లరేషన్'ను ఉపసంహరించుకుంది. ఇప్పటికే సర్ ప్రక్రియ పూర్తైన రాష్ట్రాల్లో ఓటర్లుగా తమ పేరును కొత్తగా నమోదు చేసుకోదలిచిన వారు సాధారణ ఫారం-6ను సమర్పించాలని ఈసీ పేర్కొంది. మునుపటి సర్ ప్రక్రియలోని తల్లిదండ్రులు, తాతల వివరాలను సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. దీంతో, తల్లిదండ్రుల పాత డేటాతో సంబంధం లేకుండా ఇకపై కొత్త ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం యువతకు లభించింది. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ కొనసాగుతున్న ప్రాంతాల్లో మాత్రం కొత్తగా పేర్ల నమోదు కోసం యువ ఓటర్లు తమ తల్లిదండ్రులకు సంబంధించి మునుపటి సర్ వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. అయితే, అదనపు డిక్లరేషన్‌గా మాత్రమే యువ ఓటర్లు ఈ వివరాలను ఇవ్వాల్సి ఉంటుందని ఈసీ స్పష్టత ఇచ్చింది. సర్ ప్రక్రియలో ఓటుకు దూరమైన వారు కూడా ఇదే అదనపు వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. ఫారం-6 లో ఎలాంటి మార్పులు చేయలేదని వివరించింది.

**అసలేమిటీ వివాదం**

ఫారం-6లో మార్పుల విషయంలో ఎన్నికల కమిషనర్ల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడిన



విషయం తెలిసిందే. ఫారం-6 ద్వారా కొత్తగా ఓటర్లుగా నమోదు కాదలిచిన వారు మునుపటి సర్ ప్రక్రియలోని తమ తల్లిదండ్రుల వివరాలను కూడా జత చేయాలని ఈసీ కోరడంపై ఎన్నికల కమిషనర్లు సంధూ, జోషి అభ్యంతరాలు చెప్పినట్టు తెలిసింది. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్-1960కి మార్పులు చేయకుండా ఫారం-6లోమార్పులు సాధ్యం కాదని ఈసీలు పేర్కొన్నట్టు సమాచారం. అయితే, ఫారం-6లో కొత్తగా ఎలాంటి మార్పులు చేయలేదని ఈసీ ఆ తరువాత ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. అదనపు డిక్లరేషన్‌గా మాత్రమే సర్ వివరాలను సమర్పించాల్సి ఉంటుందని చెప్పినట్టు పేర్కొంది. ఏకాభిప్రాయంతోనే ఈ నిబంధన రూపొందించినట్టు తెలిపింది. సర్ ప్రక్రియ ముగిసిన ప్రాంతాల్లో అదనపు డిక్లరేషన్ కూడా అవసరం లేదని తాజాగా తెలిపింది.

ఈసీపై దేశవ్యాప్త ఆందోళనలకు

# ఇండి కూటమి పిలుపు

### నేటి నుంచి 'సేవ్ డెమొక్రసీ' మార్చ్

### అక్టోబర్ 6న విపక్ష ఎంపీల ప్రదర్శన.. కూటమి ఉద్యమ కార్యాచరణ ఖరారు




**న్యూఢిల్లీ, పవర్ న్యూస్**

రెండో వారంలో ప్రతిపక్ష నేతలంతా రాష్ట్రపతిని కలిసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినతిపత్రం సమర్పించనున్నారు. దేశవ్యాప్తంగా 5 భారీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. వాటి తేదీలు, ప్రదేశాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. గతంలో నోట్ బందీ చేసిన ప్రధాని మోదీ, ఇప్పుడు 'ఓట్ బందీ' ద్వారా ప్రజల ఓటు హక్కును కాలరాస్తున్నారని ఆరోపించారు. ప్రధాని, హోంమంత్రి ఈ ఓట్ల దొంగతనం వెనుక ఉండి ఎన్నికల సంఘాన్ని పావుగా వాడుకుంటున్నారని ఖర్గే ఆరోపించారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ ఈవీఎంలకు స్వస్తి పలికి బ్యాలెట్ పేపర్లను వాడాలని డిమాండ్ చేశారు. అలాగే సర్ కు ముందున్న ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సంస్థలను బలహీనపరుస్తున్నారని, ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రభావానికి లోనవుతోందని ఖర్గే ఆరోపించారు. అక్రమ మార్గాల ద్వారా ఎన్నికల్లో గెలుస్తున్నారని, ప్రతిపక్ష పార్టీల ప్రజాస్వామ్య పనితీరుకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. అక్టోబర్ 2 నుంచి 8 వరకు ఇండియా బ్లాక కార్యకర్తలు జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపడతారు. అక్టోబర్ 6న ప్రతిపక్ష ఎంపీలందరూ కలిసి ఎన్నికల సంఘం వద్దకు పాదయాత్ర చేస్తారు. ప్రతిపక్ష నాయకులు భారత రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరనున్నారు. అక్టోబర్ రెండోవారంలో మేము వారికి ఒక వినతిపత్రాన్ని సమర్పించనున్నాం. ప్రభుత్వం సృష్టిస్తున్న రాజ్యాంగపరమైన అడ్డంకులను, మాకున్న ఇబ్బందులను రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్తాం. ప్రజలను ఇబ్బంది ..మిగతా 2లో

# కనీస మద్దతు ధర పెంపు

### కేంద్ర కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ, పవర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది. కేంద్ర మంత్రివర్గ సమావేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా రబీ పంటలకు సంబంధించి 2027-28 సీజన్‌కు మద్దతు ధరను నిర్ణయించింది. గోధుమలు, బార్లీ (జొ), శనగలు, ఆవాలు, పొద్దుతిరుగుడు (కుసుమ), మసూర్ (కందులు/చిరుధాన్యాల రకం) పంటల కనీస మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం పెంచింది. గోధుమలపై క్వింటాలుకు రూ. 25 పెంచారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. కనీస మద్దతు ధరలో అత్యధికంగా కుసుమ పంటకు క్వింటాలుకు ..మిగతా 3లో



# 22ఏలో మరిన్ని రకాల ఆస్తుల రిజిస్ట్రేషన్

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. నిషేధిత ఆస్తుల జాబితాపై పునఃపరిశీలన

**హైదరాబాద్, పవర్ న్యూస్**

22ఏలోని నిషేధిత జాబితా పరిధిలో ఉన్న పలు రకాల ఆస్తులకు సంబంధించి ప్రభుత్వం మరింత ఉపశమనం కల్పించేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఇదివరకు ప్రభుత్వ సంస్థల నుంచి అనుమతులు పొందిన లేదా కోర్టు తీర్పులు ఉన్న ఆస్తులను సెక్షన్ 22ఏ పరిమితి నుంచి మినహాయించి రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇస్తున్న విధానాన్నే, ఇప్పుడు సెక్షన్ 22ఏ(1)బి కింద ఉన్న ఆస్తులకు కూడా వర్తింపజేయాలని సర్కార్? నిర్ణయించింది. ఈ మేరకు స్టాంప్స్, ..మిగతా 2లో



# వేసవి నీటి సరఫరాపై ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలి: ఎండీ అశోక్ రెడ్డి

**సింగూరు--మంజీరా ఆధారిత ప్రాంతాలకు ప్రత్యామ్నాయ జలవనరులతో ప్రాంతాలవారీ కాంటింజెన్సీ ప్రణాళిక**

**పనిచేస్తున్న పవర్ బోర్‌వెల్స్‌కు 15 రోజుల్లో లైన్‌మెన్ ఇన్‌ఛార్జ్‌ల నియామకం**

**పనిచేయని బోర్‌వెల్స్‌లో అత్యవసర అవసరాలకు ఉపయోగపడే వాటికి ప్రాధాన్య మరమ్మతులు**

**నీటి వృథా నియంత్రణతో పాటు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి**

**ఎస్టీపీల వద్ద ట్రీటెడ్ వాటర్ ఫిల్లింగ్ పాయింట్లను విస్తరించాలి**

**ప్రైవేట్ ఎస్టీపీల సర్వే చేపట్టి 15 రోజుల్లో ట్రీటెడ్ వాటర్ లభ్యత మ్యాపింగ్ పూర్తి చేయాలి**





**హైదరాబాద్, పవర్ న్యూస్**

రానున్న వేసవిలో నగర తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే సమగ్ర ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రస్తుత జలవనరులు, ప్రాంతాలవారీ నీటి డిమాండ్, పంపిణీ వ్యవస్థ, ప్రత్యామ్నాయ వనరులను సమగ్రంగా విశ్లేషించి క్షేత్రస్థాయిలో అమలు చేయగల కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా సింగూరు--మంజీరా జలవనరులపై ఆధారపడిన ప్రాంతాల్లో సరఫరాపై ప్రభావం పడకుండా ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటిని అందించేందుకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.

వేసవి నీటి సరఫరా సన్నద్ధత, సింగూరు--మంజీరా కాంటింజెన్సీ ప్లాన్, పవర్ బోర్‌వెల్స్ పునరుద్ధరణ, ఫిల్లింగ్ స్టేషన్ల అవసరాలు, నెట్‌వర్క్ కనెక్టివిటీ, పారిశ్రామిక- బల్క్ నీటి సరఫరా, శుద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగం తదితర అంశాలపై బుధవారం ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయంలో జేఎండీ మయాంక్ మిట్టల్ తో కలిసి అయన ఉన్నతస్థాయి ఎండీ సమీక్ష నిర్వహించారు.

**సింగూరు- మంజీరా ప్రాంతాలకు ప్రత్యేక కార్యాచరణ :**

సింగూరు- మంజీరా జలవనరులపై ఆధారపడిన ప్రాంతాలను గుర్తించి, అత్యవసర పరిస్థితుల్లో ఆయా ప్రాంతాలకు ఏ ప్రత్యామ్నాయ వనరు నుంచి, ఏ మార్గంలో, ఎంత పరిమాణంలో నీటిని అందించవచ్చనే వివరాలతో ప్రాంతాలవారీ కాంటింజెన్సీ ప్లాన్ సిద్ధం చేయాలని ఎండీ ఆదేశించారు.ప్రత్యామ్నాయ సరఫరాకు అవసరమైన ఇంటర్‌కనెక్షన్లు, జంక్షన్లు, వాల్వ్ ఆపరేషన్లు, పైప్‌లైన్ అనుసంధానాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. వేసవిలో అధిక డిమాండ్ ఉండే ప్రాంతాలు, చివరి ప్రాంతాలు, తక్కువ ఒత్తిడితో నీరు అందుతున్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట కొత్త పైప్‌లైన్లు, నెట్‌వర్క్ బలోపేత పనులకు సాంకేతిక ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు.

**నీటి వృథా నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి:**

రానున్న వేసవిలో పెరిగే నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, నీటి వృథాను నియంత్రించడాన్ని అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణించాలని ఎండీ అధికారులను ఆదేశించారు. జలమండలి సరఫరా చేస్తున్న తాగునీటిని అనవసరంగా వృథా చేయడం, గృహేతర అవసరాలకు దుర్వినియోగం చేయడం వంటి వాటిని క్షేత్రస్థాయిలో గుర్తించి నియంత్రించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. ఉద్దేశపూర్వకంగా నీటిని వృథా చేస్తున్నట్లు గుర్తించిన సందర్భాల్లో ముందుగా అవగాహన కల్పించడంతో పాటు, పదేపదే నిబంధనలు ఉల్లంఘించే వారిపై అమల్లో ఉన్న నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అదే సమయంలో, కేవలం నియంత్రణ చర్యలకే పరిమితం కాకుండా నీటి సంరక్షణపై ప్రజల్లో బాధ్యతాయుతమైన వినియోగ సంస్కృతిని పెంపొందించేలా విస్తృత అవగాహన కార్యక్రమాన్ని రూపొందించాలని ఎండీ ఆదేశించారు. వేసవిలో నీటి డిమాండ్, అందుబాటులో ఉన్న జలవనరులు, నీటి వృథా వల్ల సరఫరా వ్యవస్థపై పడే ప్రభావం, ప్రతి కుటుంబం పాటించాల్సిన నీటి పొదుపు పద్ధతులను ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించాలని సూచించారు. ఇందుకోసం మీడియా, సామాజిక మాధ్యమాలు, క్షేత్రస్థాయి ప్రచార కార్యక్రమాలు తదితర వేదికలను సమర్థంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు.నీటి సంరక్షణ కార్యక్రమానికి మరింత విస్తృత ప్రజా భాగస్వామ్యం కల్పించే దిశగా ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రజలకు నీటి పొదుపు, బాధ్యతాయుత వినియోగంపై సందేశం అందించేలా ప్రత్యేక ప్రజా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశాన్ని పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇందుకు అవసరమైన కార్యాచరణ, ప్రచార ప్రణాళిక, ప్రజలకు చేరవేయాల్సిన ముఖ్య సందేశాలతో సమగ్ర ప్రతిపాదన సిద్ధం చేయాలని ఆదేశించారు.

నీటి వృథాను అరికట్టడం, అందుబాటులో ఉన్న ప్రతి నీటి వనరును సమర్థంగా వినియోగించడం, ప్రజల భాగస్వామ్యంతో నీటి సంరక్షణను విస్తృత ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎండీ స్పష్టం చేశారు.

**ఫిల్లింగ్ స్టేషన్లను అవసరాలకు అనుగుణంగా విస్తరించాలి:**

ప్రస్తుతం ఉన్న ఫిల్లింగ్ స్టేషన్ల సామర్థ్యం, ట్యాంకర్ల రాకపోకలు, రోజువారీ డిమాండ్, వేసవిలో పెరిగే అవసరాలను సమీక్షించి, అదనపు ఫిల్లింగ్ స్టేషన్లు అవసరమైన ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని ఎండీ ఆదేశించారు. ట్యాంకర్లు అనవసరంగా ఎక్కువ దూరం ప్రయాణించకుండా, నీటి అవసరం ఉన్న ప్రాంతాలకు సమీపంలో ఫిల్లింగ్ సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఫిల్లింగ్ పాయింట్లను హేతుబద్ధీకరించాలని సూచించారు.

కొత్త ఫిల్లింగ్ స్టేషన్లకు స్థలం, నీటి వనరు, మౌలిక సదుపాయాలు, అవసరమైన వ్యయం, అమలు గడువులతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

**పవర్ బోర్‌వెల్స్‌కు స్పష్టమైన నిర్వహణ బాధ్యత:**

ప్రస్తుతం పనిచేస్తున్న పవర్ బోర్‌వెల్స్‌లో ఒక్కోదానికి 15 రోజుల్లోగా ఒక లైన్‌మెన్‌ను ఇన్‌ఛార్జ్‌గా నియమించాలని ఎండీ ఆదేశించారు. బోర్‌వెల్ ప్రదేశం, డివిజన్, ఇన్‌ఛార్జ్ వివరాలు, నీటి లభ్యత, ఆపరేటింగ్ సమయం, సరఫరా చేసే ప్రాంతం తదితర సమాచారంతో కేంద్రీకృత ఆన్‌లైన్ డేటాబేస్ రూపొందించాలని సూచించారు.ప్రతి బోర్‌వెల్‌కు అవసరాన్ని బట్టి ఆపరేషనల్ క్యాలెండర్ రూపొందించాలని, సాధారణ నీటి సరఫరా అందుబాటులో ఉన్నప్పుడు అనవసరంగా వినియోగించకుండా కాంటింజెన్సీ అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. వీటి నిర్వహణ, పనితీరును సంబంధిత డీజీఎంలు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.పనిచేయని పవర్ బోర్‌వెల్స్‌లో వేసవి అవసరాలకు వాస్తవంగా ఉపయోగపడే వాటిని ప్రాంతాలవారీగా గుర్తించి, ప్రాధాన్య క్రమంలో పునరుద్ధరించాలని సూచించారు. ప్రత్యామ్నాయ జలవనరులు లేని, సరఫరా అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్న, అధిక కనెక్షన్లు కలిగిన ప్రాంతాలకు ప్రాధాన్యం ఇచ్చి, మరమ్మతులు, నెట్‌వర్క్ కనెక్టివిటీ, అంచనా వ్యయం, పూర్తి గడువులతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

ట్రీటెడ్ వాటర్‌ను గృహేతర అవసరాలకు మళ్లించాలి:

తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు ఎస్టీపీల్లో శుద్ధి చేసిన మురుగునీటిని ల్యాండ్‌స్కేపింగ్, పార్కులు, నిర్మాణ రంగం, సెంట్రల్ మీడియన్లు తదితర గృహేతర అవసరాలకు గరిష్ఠ స్థాయిలో వినియోగించాలని ఎండీ ఆదేశించారు.జలమండలి నిర్వహిస్తున్న ఎస్టీపీల వద్ద సాంకేతికంగా సాధ్యమైనచోట ట్రీటెడ్ వాటర్ ఫిల్లింగ్ పాయింట్లను ఏర్పాటు చేసి, అవసరాలకు అనుగుణంగా విస్తరించాలని సూచించారు. ప్రతి డివిజన్‌లో ట్రీటెడ్ వాటర్ ఎక్కడ అందుబాటులో ఉంది, సమీపంలో ఎక్కడ గృహేతర డిమాండ్ ఉంది, ఎంత పరిమాణం అవసరం, ట్యాంకర్ లేదా పైప్‌లైన్ ద్వారా ఎలా సరఫరా చేయవచ్చనే అంశాలతో సోర్స్--డిమాండ్ మ్యాపింగ్ చేపట్టాలని ఆదేశించారు.

**ప్రైవేట్ ఎస్టీపీలను కూడ ట్రీటెడ్ వాటర్ వనరులుగా మ్యాపింగ్ చేయాలి:**

జలమండలి ఎస్టీపీలతో పాటు నగరంలోని ప్రైవేట్ ఎస్టీపీలను కూడా ట్రీటెడ్ వాటర్ వనరులుగా పరిగణించాలని ఎండీ ఆదేశించారు. ముఖ్యంగా గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్ సముదాయాలు, భారీ నివాస--వాణిజ్య ప్రాజెక్టుల్లోని ఎస్టీపీలపై సమగ్ర సర్వే చేపట్టి, వాటి ప్రదేశం, సామర్థ్యం, రోజువారీ ట్రీటెడ్ వాటర్ లభ్యత, నాణ్యత, ప్రస్తుత వినియోగం తదితర వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.నిర్ణీత గడువులో నమోదు చేసుకోని ప్రైవేట్ ఎస్టీపీల వివరాలను క్షేత్రస్థాయి అధికారులు సేకరించాలని, 15 రోజుల్లో ప్రాంతాలవారీగా సమగ్ర డేటాబేస్ సిద్ధం చేయాలని ఆదేశించారు.మొదటి దశలో ట్రీటెడ్ వాటర్ లభ్యతను మ్యాపింగ్ చేసి, రెండో దశలో సమీపంలోని గృహేతర వినియోగదారులు, డిమాండ్ కేంద్రాలను గుర్తించాలని సూచించారు. దూరం, సాంకేతిక సాధ్యాసాధ్యాలు, వ్యయాన్ని బట్టి ట్యాంకర్ల ద్వారా సరఫరా, పైప్‌లైన్ అనుసంధానం లేదా ఫిల్లింగ్ పాయింట్ల ఏర్పాటుపై నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రైవేట్ ఎస్టీపీల ట్రీటెడ్ వాటర్‌ను సమీపంలోని పార్కులు, ల్యాండ్‌స్కేపింగ్, సెంట్రల్ మీడియన్లు, ఓఆర్ఆర్ పరిసర గృహేతర అవసరాలకు వినియోగించే అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు. ట్రీటెడ్ వాటర్ మౌలిక సదుపాయాలు మంచినీటి సరఫరా వ్యవస్థతో కలవకుండా ప్రత్యేక గుర్తింపు, స్పష్టమైన విభజన ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

**పారిశ్రామిక, బల్క్ సరఫరాపై ప్రభావాన్ని అంచనా వేయాలి:**

పారిశ్రామిక, బల్క్ వినియోగదారులకు ప్రస్తుతం అందిస్తున్న నీటి పరిమాణం, సరఫరా విధానం, సంబంధిత జలవనరులను సమీక్షించాలని ఎండీ ఆదేశించారు. సింగూరు--మంజీరా కాంటింజెన్సీ అమలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడితే ఆయా సరఫరాలపై పడే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ప్రత్యామ్నాయ కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు.

**ప్రతిపాదనలు క్షేత్రస్థాయిలో అమలు చేయగలిగేలా ఉండాలి:**

వేసవి సన్నద్ధతకు సంబంధించిన ప్రణాళికలు కేవలం ప్రతిపాదనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు చేయగల స్పష్టమైన కార్యాచరణతో ఉండాలని ఎండీ అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి అంశానికి ప్రస్తుత పరిస్థితి, గుర్తించిన సమస్య, ప్రతిపాదిత పరిష్కారం, చేపట్టాల్సిన పని, అంచనా వ్యయం, అమలు గడువు, బాధ్యత వహించే అధికారుల వివరాలను నిర్దిష్టంగా పొందుపరచాలని ఆదేశించారు.సంబంధిత సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు తమ పరిధిలోని క్షేత్రస్థాయి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, నిర్దిష్ట లక్ష్యాలు, కాలపరిమితులతో కూడిన ప్రాంతాలవారీ వేసవి కాంటింజెన్సీ కార్యాచరణను సిద్ధం చేసి అమలుకు సన్నద్ధంగా ఉండాలని ఎండీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జలమండలి మల్కాజిగిరి ఈడీ పంకజ, ఆపరేషన్ డైరెక్టర్లు నారాయణ, సత్యనారాయణ, కిరణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ ప్రభు, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలతో పాటు ట్రాన్స్ మిషన్, ఐటీ విభాగపు అధికారులు పాల్గొన్నారు.

# సిరిసిల్లను ఉరిసిల్లగా మార్చారు

మొదటి పేజీ తరువాయి...

ప్రశ్నించారు. టెండర్లు వేసి కేవలం కమీషన్లు దండుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చారని మండిపడ్డారు. చివరకు ఆడబిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరల్లోనూ కమీషన్లు కొట్టి తిన్నారని తీవ్ర పదజాలంతో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు 'పుట్టింటి సారె' ద్వారా నాణ్యమైన చీరలను అందిస్తూ సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామని పేర్కొన్నారు.శాసనసభ స్పీకర్‌గా ఉన్న దళిత బిడ్డ గడ్డం ప్రసాద్‌ను 'అధ్యక్షా' అని పిలవాల్సి వస్తుందనే అహంకారంతోనే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ ముందు దళితులు డప్పు కొడితే ఆ స్థలాన్ని పసుపు నీళ్లతో కడిగించారని, ఇది తీవ్రమైన అవమానమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను బహిష్కరించే వరకు సమాజం వదలదని హెచ్చరించారు. ఎర్రవెల్లి భూ ఆక్రమణలతో పాటు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావ్ అక్రమ ఆస్తుల లెక్కలు తేలుస్తామని, డెక్కన్ స్టార్ హోటల్స్ తదితర ఆస్తుల వివరాలను అసెంబ్లీలో సమయం చాలక దాచామని, త్వరలోనే పార్ట్-2 పేరుతో ప్రజల ముందు పెడతామని సీఎం స్పష్టం చేశారు. సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే నాయకుడిని కేబినెట్ బెర్త్ కన్ఫార్మ్ అంటూ ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సీఎం పిలుపునిచ్చారు. సిరిసిల్ల గడీల మీద గురిపెడదాం.. ఫిరంగులమై పేలుదాం అంటూ కార్యకర్తల్లో జోష్ నింపేలా వ్యాఖ్యలు చేశారు. గతంలో గజ్వేల్ గడీ విషయంలో తాము చెప్పినది చేసి చూపించామని.. ఇప్పుడు సిరిసిల్లపై దృష్టి పెట్టామని రేవంత్ రెడ్డి అన్నారు. సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగురవేసే నాయకుడికి మంత్రి పదవి ఇస్తానని రేవంత్‌రెడ్డి ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్‌లో కుటుంబ సభ్యులకు కీలక పదవులు దక్కాయని.. కాంగ్రెస్‌లో మాత్రం పార్టీ కోసం పనిచేసిన సాధారణ కార్యకర్తలు, నాయకులకు కూడా అవకాశాలు లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల సమస్యలకు నిలయంగా మారిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా చేనేత, నేత కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ గత ప్రభుత్వం వారి ఇబ్బందులను పరిష్కరించలేకపోయిందని విమర్శించారు. నేత కార్మికుల ఆత్మహత్యలు, ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలసలు వంటి అంశాలపై ఆయన ప్రశ్నలు సంధించారు. కేసీఆర్ కుటుంబం సిరిసిల్ల ప్రజల గురించి ఏనాడైనా ఆలోచించిందా అని ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ ఉద్యమం, ప్రజల ఓట్లను రాజకీయంగా ఉపయోగించుకుని ఆస్తులు కూడబెట్టుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబానికి చెందిన ఆస్తులపై కూడా ఆయన పలు విమర్శలు చేశారు. సిరిసిల్ల ఎమ్మెల్యేగా కేటీఆర్ 2009 నుంచి వరుసగా ఎన్నికవుతున్న విషయాన్ని ప్రస్తావించిన రేవంత్‌రెడ్డి.. ఇంతకాలం ప్రాతినిధ్యం వహించినప్పటికీ నియోజకవర్గంలోని నేత కార్మికుల సమస్యలు ఎందుకు పూర్తిగా పరిష్కారం కాలేదని ప్రశ్నించారు. కేటీఆర్ అమెరికా నుంచి వచ్చి సిరిసిల్ల ఎమ్మెల్యే టికెట్ పొందారని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కేటీఆర్‌పై విమర్శలు చేస్తూ వ్యక్తిగత వ్యాఖ్యలు కూడా చేశారు. ఫామ్‌హౌస్‌లు, ఫారిన్ లైఫ్ వంటి అంశాలను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలోనూ అవినీతి జరిగిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కరీంనగర్ కలెక్టరేట్ నిర్మాణం ఎందుకు పూర్తికాలేదని కేటీఆర్‌ను ప్రశ్నించారు. టెండర్లు, కమీషన్ల విషయంలో గత ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పుట్టింటి సారె పేరుతో ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు. సిరిసిల్ల చేనేత, నేత కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో రూ.2,234 కోట్లు ఖర్చు చేస్తే.. తమ ప్రభుత్వం రెండున్నరేళ్ల కాలంలో రూ.1,731 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. సిరిసిల్ల జిల్లాకు కూడా తమ ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని పేర్కొన్నారు.ఇదే.. సిరిసిల్ల సభలో ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఎమ్మెల్సీగా మండలికి పంపాలని ఆయన కోరారు. సిరిసిల్ల నుంచి కాంగ్రెస్‌కు బలమైన నాయకత్వాన్ని తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కలిసి పనిచేస్తారని ఆయన పేర్కొన్నారు. సిరిసిల్ల పర్యటనలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు బీఆర్ఎస్‌పై రాజకీయంగా కూడా సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో కాంగ్రెస్ బలపడటమే లక్ష్యంగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం తాను ఎన్నిసార్లైనా ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రానికి నిధులు, అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులను కలవాల్సి ఉంటున్నారు.

## ఈసీపై దేశవ్యాప్త ఆందోళనలకు కూటమి పిలుపు

మొదటి పేజీ తరువాయి...

రెండో వారంలో ప్రతిపక్ష నేతలంతా రాష్ట్రపతిని కలిసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినతిపత్రం సమర్పించనున్నారు. దేశవ్యాప్తంగా 5 భారీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. వాటి తేదీలు, ప్రదేశాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. గతంలో నోట్ బందీ చేసిన ప్రధాని మోదీ, ఇప్పుడు 'ఓట్ బందీ' ద్వారా ప్రజల ఓటు హక్కును కాలరాస్తున్నారని ఆరోపించారు. ప్రధాని, హోంమంత్రి ఈ ఓట్ల దొంగతనం వెనుక ఉండి ఎన్నికల సంఘాన్ని పావుగా వాడుకుంటున్నారని ఖర్గే ఆరోపించారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ ఈవీఎంలకు స్వస్తి పలికి బ్యాలెట్ పేపర్లను వాడాలని డిమాండ్ చేశారు. అలాగే సర్ కు ముందున్న ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సంస్థలను బలహీనపరుస్తున్నారని, ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రభావానికి లోనవుతోందని ఖర్గే ఆరోపించారు. అక్రమ మార్గాల ద్వారా ఎన్నికల్లో గెలుస్తున్నారని, ప్రతిపక్ష పార్టీల ప్రజాస్వామ్య పనితీరుకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. అక్టోబర్ 2 నుంచి 8 వరకు ఇండియా బ్లాక కార్యకర్తలు జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపడతారు. అక్టోబర్ 6న ప్రతిపక్ష ఎంపీలందరూ కలిసి ఎన్నికల సంఘం వద్దకు పాదయాత్ర చేస్తారు. ప్రతిపక్ష నాయకులు భారత రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరనున్నారు. అక్టోబర్ రెండోవారంలో మేము వారికి ఒక వినతిపత్రాన్ని సమర్పించనున్నాం. ప్రభుత్వం సృష్టిస్తున్న రాజ్యాంగపరమైన అడ్డంకులను, మాకున్న ఇబ్బందులను రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్తాం. ప్రజలను ఇబ్బంది పెడుతూ వ్యవసథలను నాశనం చేస్తూ వారి సొంత నిర్ణయాలతో నేడు ఈ దొంగల ప్రభుత్వాన్ని నడుపుతున్నారని రాష్ట్రపతికి తెలియజేయాలనుకుంటున్నాం. ఈ విషయంలో మేం ఎంతవరకు విజయం సాధిస్తామనేది తర్వాత చూస్తాం. అక్టోబర్- నవంబర్ నెలల్లో ఐదు ప్రధాన ర్యాలీలు నిర్వహిస్తాం. ఇందుకు సంబంధించిన వేదికలు, తేదీలు త్వరలో ఖరారు చేస్తాం. నవంబర్ 1న దిల్లీలో ఒక ప్రధాన ర్యాలీని నిర్వహిస్తామని మల్లిఖార్జున ఖర్గే తెలిపారు. ఈ కీలక సమావేశానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, ఎన్సీపీ-ఎస్పీ ఎంపీ సుప్రియా సూలే హాజరయ్యారు. శివసేన ,చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ తదితరులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఇండియా కూటమి నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య నిర్మాణంపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేష్ కుమార్‌లు దాడి చేశారని అన్ని పార్టీలు భావిస్తున్నట్లు లోకసేభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన వారికి శిక్షపడేలా చూస్తామని ఆయన హెచ్చరించారు. మరోవైపు ఈ పరిణామాలను అత్యంత కుంభకోణంతో కూడుకున్న విషయంగా మమతా బెనర్జీ అభివర్ణించారు. జ్ఞానేశ్‌కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన్ను తొలగించకపోతే ఆందోళనలు ప్రతి మూలకూ విస్తరిస్తామని దీదీ హెచ్చరించారు. ప్రధాని మోదీ సైతం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు లోకసేభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సైతం సీఈసీ జ్ఞానేష్ కుమార్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల ఫలితాలను తారుమారు చేయడానికి ప్రధాని నరేంద్ర మోదీ ఆయనను వాడుకుంటున్నారని ఆరోపించారు.

ఈ మేరకు ఎక్స్ వేదికగా మండిపడ్డారు. దేశంలో జీవితకాల సంపూర్ణ చట్టపరమైన రక్షణను అనుభవిస్తున్న ఏకైక పౌరుడు జ్ఞానేష్ కుమార్ అని కాంగ్రెస్ నాయకుడు ఆరోపించారు.

## మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు

మొదటి పేజీ తరువాయి...

3 పదాలను కేటీఆర్ ఉపయోగించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలు పునరాలోచన చేస్తున్నారని.. పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నారని.. భవిష్యత్తులో తిరుగుబాటు వస్తుందని ఆయన తన రాజకీయ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉంటుందన్న ఊహాగానాలపై కూడా కేటీఆర్ స్పందించారు

రెండు పార్టీల సిద్ధాంతాలు పరస్పరం పూర్తిగా భిన్నంగా ఉన్నాయని.. తాము బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. బీఆర్ఎస్ 26 ఏళ్ల చరిత్రలో బీజేపీతో పొత్తు పెట్టుకోలేదని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరును భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మార్చినప్పటికీ పార్టీ సిద్ధాంతంలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. పార్టీ డీఎన్ఏ మారలేదని, అందువల్ల సిద్ధాంతం కూడా మారలేదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ భవిష్యత్తుపై విశ్వాసం వ్యక్తం చేసిన కేటీఆర్ తమ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చే సమయంలో గత పరాజయం కంటే పెద్ద స్థాయిలో పునరాగమనం ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ అంశంపైనా కేటీఆర్ తన అభిప్రాయాలను వెల్లడించారు. లోకసేభ స్థానాలను పెంచడంపై మాత్రమే ఎందుకు దృష్టి పెట్టాలని ప్రశ్నించిన ఆయన.. ప్రజలకు ఎమ్మెల్యేలే తొలి స్థాయి ప్రజాప్రతినిధులుగా ఉంటారని అన్నారు. జనాభా నియంత్రణ చర్యలను అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు భవిష్యత్తులో ప్రాతినిధ్యం విషయంలో అన్యాయం జరగకూడదన్న ఆందోళనను కేటీఆర్ వ్యక్తం చేశారు. పార్లమెంట్ స్థానాల సంఖ్యను ప్రస్తుత స్థాయిలో కొనసాగించడంతో పాటు, ప్రాతినిధ్యం విషయంలో అనుపాత విధానాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఈసీపై దేశవ్యాప్త ఆందోళనలకు
## ఇండి కూటమి పిలుపు

మొదటి పేజీ తరువాయి...

పెడుతూ వ్యవసథలను నాశనం చేస్తూ వారి సొంత నిర్ణయాలతో నేడు ఈ దొంగల ప్రభుత్వాన్ని నడుపుతున్నారని రాష్ట్రపతికి తెలియజేయాలనుకుంటున్నాం. ఈ విషయంలో మేం ఎంతవరకు విజయం సాధిస్తామనేది తర్వాత చూస్తాం. అక్టోబర్- నవంబర్ నెలల్లో ఐదు ప్రధాన ర్యాలీలు నిర్వహిస్తాం. ఇందుకు సంబంధించిన వేదికలు, తేదీలు త్వరలో ఖరారు చేస్తాం. నవంబర్ 1న దిల్లీలో ఒక ప్రధాన ర్యాలీని నిర్వహిస్తామని మల్లిఖార్జున ఖర్గే తెలిపారు. ఈ కీలక సమావేశానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, ఎన్సీపీ-ఎస్పీ ఎంపీ సుప్రియా సూలే హాజరయ్యారు. శివసేన ,చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ తదితరులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఇండియా కూటమి నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య నిర్మాణంపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేష్ కుమార్‌లు దాడి చేశారని అన్ని పార్టీలు భావిస్తున్నట్లు లోకసేభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన వారికి శిక్షపడేలా చూస్తామని ఆయన హెచ్చరించారు.

## 22ఏలో మరిన్ని రకాల ఆస్తుల రిజిస్ట్రేషన్

మొదటి పేజీ తరువాయి...

రిజిస్ట్రేషన్ శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం దీనికి సంబంధించిన మెమోను జారీ చేశారు. సెక్షన్ 22ఏకు సంబంధించిన వివిధ సమస్యలను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి ఇటీవల శాసనసభ సమావేశాల్లో ప్రకటించారు. ఈ క్రమంలో అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్?సీ) పరిధిలోని ఆస్తులు, సింగరేణి భూములతో పాటు ఎల్బీ నగర్ ప్రాంతంలోని ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు ఉన్న అడ్డంకులను తొలగించేందుకు ఇప్పటికే ఆదేశాలు సైతం జారీ చేశారు. దీనికి కొనసాగింపుగా ప్రభుత్వ ఖాళీ స్థలాలు, ఇతర స్థలాలు, చెరువులు, కుంటలు, కాలువలు, ప్రభుత్వ మిగులు భూముల వంటి తదితర సెక్షన్ 22ఏ(1)బి పరిధిలోకి వచ్చే ఆస్తులపై మరోసారి పరిశీలన చేయనున్నారు. కోర్టు తీర్పులతో పాటు జీహెచ్?ఎంసీ, హెచ్?ఎండీఏ సంస్థలు లేదా ఇతర స్థానిక అధికారుల నుంచి 22ఏ(1)బి ఆస్తులకు సంబంధించి అనుమతులు ఉన్నట్లయితే వాటిని కూడా నిషేధిత జాబితా నుంచి తొలగించి రిజిస్ట్రేషన్‌కు అర్హత కల్పించనున్నారు.

# వేయి స్తంభాల గుడిలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**(హనుమకొండ -- పవర్ దినపత్రిక, సెప్టెంబర్ 30, 2026)**



హనుమకొండలోని ప్రముఖ శైవక్షేత్రం వేయి స్తంభాల గుడి రుద్రేశ్వరాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చేపడుతున్న ఏర్పాట్లను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి బుధవారం పరిశీలించారు.ప్రతి సంవత్సరం సొంత ఖర్చులతో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా అమ్మవారి పూజా వేదిక, అలంకరణలు, భక్తులకు అవసరమైన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. కేంద్ర పురావస్తు శాఖ (ఆూ×) ఆధీనంలో ఉన్న ఆలయం కావడంతో, ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను సంబంధిత పురావస్తు శాఖ అధికారులకు తెలియజేశారు. ఆలయ ప్రాంగణంలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, పూజా కార్యక్రమాలకు అవసరమైన అనుమతులు, ఇతర అంశాలపై అధికారులతో చర్చించారు.

శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు, నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, తోట పవన్, శ్రీకర్, రవీందర్ రెడ్డి, కుమార్ యాదవ్, రాజు, సతీష్ మరియు అధికారులు పాల్గొన్నారు.

# జయశ్రీ గోడు ప్రభుత్వానికి పట్టదా?

**- అత్త మీరాబాయిపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల డిమాండ్**

**(హన్మకొండ -- పవర్ దినపత్రిక, సెప్టెంబర్ 30, 2026)**



అత్త మీరాబాయితో అక్రమంగా ఇంట్లో బంధించబడిన హన్మకొండ నగరంలోని 52వ డివిజన్‌కు చెందిన గూడూరు జయశ్రీ గోడు ప్రభుత్వానికి పట్టదా అని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ డెమొక్రటిక్ స్టూడెంట్ (ఏఐఎఫ్‌డీఎస్) రాష్ట్ర మహిళా కన్వీనర్ మాస్ సావిత్రి, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు అరుణ, మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్ పటేల్ తీవ్రంగా మండిపడ్డారు. జయశ్రీని ఆమె అత్త మీరాబాయి అక్రమంగా బంధించి 10 రోజులు గడుస్తున్నా ఎందుకు విముక్తి కల్పించడం లేదని వారు ప్రశ్నిస్తూ, ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని విమర్శించారు. జయశ్రీని బంధించిన అత్త మీరాబాయిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పది రోజుల నుండి గృహ నిర్బంధంలో ఉన్న జయశ్రీతో పాటు ఆమె కూతురు తేజస్వినికి వెంటనే విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. పోలీస్ కమిషనర్, కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే వెంటనే ఈ ఘటనపై దృష్టి సారించాలని, లేకుంటే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తాటికొండ సద్గుణ, మాజీ ఎంపీటీసీ దురిశెట్టి వెంకటలక్ష్మి, వివిధ ప్రజాసంఘాల నాయకులు మోటపోతుల అభిజిత్, ఇనుముల ఎలిషా, గూడూరు సత్యనారాయణ, మాదాసి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**-- ఇర్సడ్ల వంశీకృష్ణ,**
**పవర్ దినపత్రిక, డిస్ట్రిక్ట్ స్టాఫ్ ప్రతినిధి**

# విద్యార్థినులు క్రమశిక్షణతో బాగా చదువుకోవాలి

**- ఉన్నత స్థానానికి చేరుకుని సొంత గ్రామాలకు సేవలందించాలి**

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**- వేలేరు లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీబీవీ)ని సందర్శించిన కలెక్టర్**

**(వేలేరు - పవర్ న్యూస్ సెప్టెంబర్ 30):**



విద్యార్థినులు క్రమశిక్షణతో బాగా చదువుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. హనుమకొండ జిల్లా వేలేరు లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీబీవీ)ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలో ఏవైనా ఇబ్బందులున్నాయా అని కలెక్టర్ ఉపాధ్యాయులు, విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఆర్వో వాటర్ ప్లాంట్ ను పరిశీలించి టైం ప్రకారంగా క్లీన్ చేయించాలన్నారు. మెనూ ప్రకారం కూరగాయలు, నిత్యావసర సరకులు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లోని అన్ని ఫ్యాన్లు పనిచేస్తున్నాయా అని ఆరా తీశారు. డార్మెట్రి రూమ్ కు వెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. ఒక్కో డార్మెట్రి లో ఎంతమంది ఉంటున్నారని అడిగారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... విద్యార్థినులు ఉన్నత స్థానానికి చేరుకుని సొంత గ్రామాలకు సేవలందించాలన్నారు. డార్మెట్రీలలోకి దోమలు రాకుండా అన్నీ రూమ్ లకి మెష్ ఉండాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. వి.గిరిరాజు గౌడ్, తహసీల్దార్ కోమి, జిసిడివో సునీత,

ఎంపీడీవో కిషన్,ఎంఈఓ చంద్రమౌళి, కేజీబీవీ ప్రత్యేక అధికారి స్రవంతి, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు పండ్ల పంపిణీ

**(కరీంనగర్ -- పవర్ దినపత్రిక, సెప్టెంబర్ 30, 2026)**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ సూచన మేరకు 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమంలో భాగంగా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మరియు ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాజు అడిచెర్ల ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వీరబ్రహ్మేంద్రస్వామి అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వారు స్వయంగా పండ్లు పంపిణీ చేసి, ఆప్యాయంగా పలకరించారు. 'సేవే సంకల్పం -- సమాజమే కుటుంబం' అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో వృద్ధులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్, పుప్పల రఘు, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచకొండ కొమురయ్య, గర్దాస్ సతీష్, కదర్ల రతన్ కుమార్, రమేష్, రవి గోవింద్ తదితరులు పాల్గొన్నారు

# ములుగు,TUWJ(IJU)లో ఇద్దరు నేతలు రాజీనామా

**(ములుగు - పవర్ న్యూస్,సెప్టెంబర్ 30):**





తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (TUWJ-IJU) ములుగు లో ప్రకంపనలు మొదలయ్యాయి. జిల్లా అధ్యక్షుడి ఒంటెద్దు పోకడలు, అనుసరిస్తున్న విధివిధానాలు నచ్చకపోవడంతో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎనగందుల కొముర‌య్య తన సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆయన బాటలోనే జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు బేతి సతీష్ యాదవ్ కూడా రాజీనామా చేసినట్లు ప్రకటించారు. IJU ములుగు జిల్లా అధ్యక్షుడు యూనియన్ కార్యక్రమాలను ఇతర యూనియన్ సభ్యులతో కలిసి నిర్వహిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. సొంత సంఘం సభ్యులను పట్టించుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్న తీరు నచ్చకనే స్వచ్ఛందంగా తప్పుకుంటున్నట్లు వారు తెలిపారు.త్వరలో ఏ సంఘంలో చేరబోయేది ప్రకటిస్తామని వారు పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లా నుంచి మరికొంతమంది సభ్యులు కూడా TUWJ (IJU) కు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నారని, త్వరలో వారు కూడా రాజీనామాలు ప్రకటిస్తారని వెల్లడించారు.ఈ మేరకు ×జీఖ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడికి, జనరల్ సెక్రెటరీకి మెయిల్ ద్వారా తమ రాజీనామా లేఖలను పంపించినట్లు వారు తెలిపారు.ఒక్కసారిగా ఇద్దరు కీలక నేతలు రాజీనామా చేయడంతో ములుగు జిల్లా జర్నలిస్టు వర్గాల్లో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.

# జిల్లాస్థాయి సైన్స్ డ్రామాలో బిట్స్ స్కూల్ జయకేతనం.

**(ములుగు- పవర్,సెప్టెంబర్ 30):**



ములుగు జిల్లాలోని జవహర్ మోడల్ హైస్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ డ్రామాలో ద్వితీయ స్థానాన్ని సాధించిన విద్యార్థినిలు అక్షిత, అక్షయ, హాస్య, బి.హర్షిత, రిషితప్రియ, ఉద్విత, శృతి, సన్నిత రెడ్డి, కె .హర్షిత, శ్రీనిధిలను బిట్స్ యాజమాన్యం డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ముజీబ్ మాట్లాడుతూ సైన్స్ ప్రాముఖ్యత విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన విధానం పెంపొందించుకోవాల్సిన అవసరం గురించి మాట్లాడుతూ విద్యార్తినిలను ప్రశంసించారు.. అలాగే సైన్స్ ఉపాధ్యాయులు సుకృత ,రాజు, శ్రీకాంతులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# కుట్రలను చీల్చుకుంటూ ఎదిగిన..

- పదవులు రాకుండా ఎన్నో కుట్రలు..
- అయినా ఎదుగుదలను ఆపలేకపోయారు
- ఎమ్మెల్సీ గెలుపూ రాజకీయ కుట్రే..
- పనితనంతో చీఫ్ విప్‌గా ఎదిగా..
- భూపాలపల్లే నా కుటుంబం..
- మళ్లీ అవకాశం వస్తే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతా..
- భూములను కాపాడాలని కోర్టులో పోరాడా..
- కబ్జా ఆరోపణలు రాజకీయ కుట్రే..
- ప్రజలతో ఉన్న అనుబంధమే నా బలం
- మళ్లీ పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్తా..
- మహిళా రిజర్వేషన్ వస్తే బరిలోకి జ్యోతి
- గౌతమ్ రాజకీయాల్లోకి ఎప్పుడు వచ్చినా స్వాగతమే
- డిజిటల్ మీడియా ప్రతినిధుల చిట్‌చాట్‌లో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

**(భూపాలపల్లి - పవర్, సెప్టెంబర్ 30):**
రాజకీయాల్లో తన ఎదుగుదల అంతా పోరాటాలతోనే సాగిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీగా అవకాశం రావడం నుంచి రెండుసార్లు మంత్రి పదవి చేజారడం వరకు ప్రతి మలుపు వెనుక రాజకీయ పరిణామాలు, కుట్రలు ఉన్నాయని చెప్పారు. పదవులు దక్కకపోయినా తన పనితీరే తన ఎదుగుదలకు కారణమైందన్నారు. భూపాలపల్లితో తన అనుబంధం కుటుంబ బంధం లాంటిదని, మళ్లీ అవకాశం వస్తే నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నంబర్‌వన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనపై వస్తున్న భూకబ్జాల ఆరోపణలు రాజకీయ కుట్రలో భాగమేనని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గమంతా పాదయాత్ర చేసి తాను చేసిన పనులను, ఇంకా చేయాల్సిన పనులను ప్రజల ముందుంచుతానన్నారు. తెలంగాణ డిజిటల్ మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో తన వ్యక్తిగత, రాజకీయ జీవితానికి సంబంధించిన ఆసక్తికర అంశాలను గండ్ర వెంకటరమణారెడ్డి పంచుకున్నారు.

రెండుసార్లు మంత్రి పదవి మిస్..

2011లో మంత్రి అయ్యే అవకాశం వచ్చినా చివరి నిమిషంలో చేజారిందని గండ్ర తెలిపారు. పార్టీ అధిష్టానం నుంచి తన పేరు వచ్చిందని, అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి కూడా 'డన్.. నీ పేరు వచ్చింది' అని చెప్పారని గుర్తుచేశారు. మరుసటి రోజు గవర్నర్ వద్ద ప్రమాణ స్వీకారం ఉంటుందని భావించి ఇంటికి వెళ్లానని, అయితే ఉదయం తనకు ఎలాంటి ఫోన్ రాలేదన్నారు. అక్కడికి వెళ్లేసరికి ప్రమాణ స్వీకారం పూర్తయిందని చెప్పారు. అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య సైతం 'గండ్ర.. నీ పేరు కేబినెట్‌లో ఎలా మిస్ అయింది?' అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారని తెలిపారు. మంత్రివర్గ విస్తరణ సమయంలోనూ ఇదే విధంగా కుట్రలు జరిగాయని, హైకమాండ్ నుంచి ఒత్తిడి ఉన్నప్పటికీ స్థానిక పరిణామాల కారణంగా రెండోసారి కూడా మంత్రి పదవి దక్కలేదన్నారు. అయితే తన ఎదుగుదలను ఎవరూ ఆపలేకపోయారని, 2012లో చీఫ్ విప్‌గా బాధ్యతలు చేపట్టానని, 2018లో ఫస్ట్ స్పీచ్ తనదేనని చెప్పారు.

## ఎమ్మెల్సీ సీటూ అనుకోకుండా..

2007లో ఎమ్మెల్సీగా అవకాశం రావడం కూడా ఒక రాజకీయ కుట్రేనని గండ్ర చెప్పారు. తొలుత హనుమకొండ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయించాలని వైఎస్ ఆలోచించారని, అక్కడ అవకాశం లేకపోవడంతో వరంగల్ ఎంపీగా పోటీ చేయాలని భావించానన్నారు. తనకు టికెట్ ఇచ్చేందుకు లైన్ క్లియర్ అయిందని, తాను కూడా పోటీకి సిద్ధమయ్యానన్నారు. అయితే తాను పోటీ చేయడం కొందరికి ఇష్టం లేక పొత్తులో భాగంగా రెండు ఎంపీ టికెట్లను అప్పటి టీఆర్ఎస్‌కు ఇచ్చారని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే ఎమ్మెల్సీ రెండుస్థానాలు ఖాళీగా ఉండడంతో అందులో ఒక స్థానం అప్పటికే ఓ రెడ్డి వర్గానికి చెందిన వ్యక్తికి ఖరారైందన్నారు. దీంతో తాను తొలుత వద్దనుకున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి వెళ్లానని చెప్పారు. అప్పట్లో కాంగ్రెస్ బలం తక్కువగా ఉండటంతో ఓడిపోతానని కుట్రదారులంతా భావించారని, కానీ కేసీఆర్ ఇచ్చిన మాట మేరకు పొత్తులో టీఆర్ఎస్ సంపూర్ణంగా సహకరించడంతో 115 ఓట్లతో గెలిచానన్నారు.

## నా పనితీరే నా ఎదుగుదల

ఎలాంటి రాజకీయ బ్యాక్‌గ్రౌండ్ లేకుండానే ఈ స్థాయికి ఎదిగానని గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. అప్పట్లో కొంతమంది రాజకీయాల్లో హవా నడిపేవారని, వారిని అధిగమించి తాను ఎదిగానన్నారు. ఎంతో కష్టపడ్డానని, తన పనితీరే తన ఎదుగుదలకు కారణమని చెప్పారు. 'రాజకీయాలంటేనే కుట్ర. తడిగుడ్డతో గొంతు కోస్తారు. నవ్వుతూనే ప్రాణం తీస్తారు. నన్ను తొక్కేందుకు, నాకు అవకాశాలు రాకుండా చేసేందుకు అన్ని విధాలా ప్రయత్నించారు. నేను కడక్‌గా ఉండేవాడిని. భయపడేవాడిని కాదు. అందుకే నెట్టుకొచ్చానన్నారు.

## 1989 నుంచే పూర్తిస్థాయి రాజకీయాలు

1989 నుంచి పూర్తిస్థాయి రాజకీయాల్లో పనిచేశానని గండ్ర చెప్పారు. యూత్ కాంగ్రెస్‌లో జిల్లా స్థాయిలో పనిచేశానన్నారు. ఆ రోజుల్లో నక్సల్స్ ప్రభావం ఎక్కువగా ఉండేదని, తమ ఇల్లు రోడ్డుకు ఆనుకుని ఉండటంతో



రాజకీయాల్లో యాక్టివ్‌గా తిరుగుతున్న తనను తీసుకెళ్లారని తెలిపారు. అనంతరం తమ ఇంటిని పేల్చేశారని చెప్పారు. తండ్రి రాజకీయాలు వద్దని చెప్పేవారని, అయితే తన పట్టుదల, పోరాటాన్ని చూసి తర్వాత అండగా నిలిచారని తెలిపారు. 1999లో అసెంబ్లీ టికెట్ కోసం ప్రయత్నించినా రాలేదన్నారు. 2001లో ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టానని, 13 ఏళ్ల పాటు సుదీర్ఘంగా, రికార్డు స్థాయిలో పనిచేశానని చెప్పారు. పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఎంతో కష్టపడ్డానన్నారు. సోషల్ మీడియా లేని రోజుల్లో టీవీలు, పత్రికలే ఉండేవని, రోజూ కార్యక్రమాలు చేస్తూ ప్రజల కోసం పోరాడేవాళ్లమన్నారు. 2004లో ప్రభుత్వం రావడంలో కీలకంగా పనిచేశానని, 2014 వరకు డీసీసీ అధ్యక్షుడిగా కొనసాగానని చెప్పారు. ఆ సమయంలో తనను ఎవరూ తొలగించలేదని, తానే తప్పుకున్నానన్నారు.

## టీడీపీ టికెట్ వచ్చినా వెళ్లలేదు

2004లో టీడీపీ నుంచి తనకు టికెట్ ఆఫర్ వచ్చిందని గండ్ర తెలిపారు. అయితే తాను చేసిన పోరాటం అంతా టీడీపీకి వ్యతిరేకంగానే సాగిందని, అలాంటి పార్టీలోకి వెళ్లి టికెట్ తీసుకోవడం సరికాదని భావించి ఆ అవకాశాన్ని వదులుకున్నానన్నారు. ఎన్టీఆర్ అంటే నటుడిగా తనకు అభిమానం ఉందని చెప్పారు. ఆయన తీసుకొచ్చిన కొన్ని పాలనా సంస్కరణలు గుర్తుండిపోయాయని, తన తరం చూసినంత మార్పును ఇంకే తరం చూసి ఉండదని అన్నారు. తాను రెండుసార్లు కరువును చూశానని గుర్తుచేశారు.

## 2019లో బీఆర్ఎస్‌లోకి..

2019లో అప్పటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో బీఆర్ఎస్‌లో చేరానని గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. కేటీఆర్‌తో ఉద్యమ సమయం నుంచే పరిచయం ఉందని, కేసీఆర్‌తో మంచి అనుబంధం ఉందన్నారు. కేసీఆర్ పని విధానం భిన్నంగా ఉంటుందని చెప్పారు. కేసీఆర్ కలవడం లేదు.. కలవడం లేదు అంటారు. కానీ కలిసిన రోజు సమస్యలన్నీ తీరిపోతాయి. పెండింగ్ పనులన్నీ క్లియర్ అవుతాయి. 30 నిమిషాలో, గంట సమయమో అనుకుంటే ఒక్కోసారి రోజు, ఓ పూట అంతా ఆయనే సమయం తీసుకుంటారు. ప్రతి విషయంలో ఆయనకు అవగాహన ఉంటుంది. ఏ విషయంపైనైనా, ఏ సమస్యపైనైనా అనర్గళంగా మాట్లాడుతారని గండ్ర చెప్పారు.

## భూపాలపల్లే నా కుటుంబం

భూపాలపల్లి నియోజకవర్గానికి తొలి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని గండ్ర రమణారెడ్డి తెలిపారు. అప్పట్లో భూపాలపల్లి సమస్యలకు కేరాఫ్‌గా ఉండేదని, తాను డిగ్రీ, ఇంటర్ కాలేజీలు తీసుకొచ్చానన్నారు. మొదట్లో ప్రాథమిక వైద్య కేంద్రం మాత్రమే ఉండేదని, ఇప్పుడు మెడికల్ కాలేజీ, 100 పడకల ఆస్పత్రితో మెరుగైన వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. సింగరేణి కార్మికుల కోసం 2 వేల క్వార్టర్స్ నిర్మించామని, చెక్‌డ్యామ్‌లు, లిఫ్ట్ ఇరిగేషన్, రోడ్ల వెడల్పు తదితర అనేక పనులు చేశామని తెలిపారు. బైపాస్ రోడ్డు మంజూరైనా పూర్తికాలేదన్నారు. నియోజకవర్గంలోని సమస్యలన్నీ పరిష్కారమయ్యాయని చెప్పడం లేదని, ఇంకా కొన్ని మేజర్ సమస్యలు ఉన్నాయని చెప్పారు. పబ్లిక్‌ను సాటిస్‌ఫై చేయడం అంత ఈజీ కాదు. నేను నిధుల కోసం బరాబర్‌గా నిలదీసి తెచ్చేవాడిని. భూపాలపల్లి పట్టణం సమ్మిళితం. ఇక్కడ కార్మికులు ఎక్కువ. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వాళ్లు ఉంటారు. నా ప్రయాణం అంతా భూపాలపల్లితోనే. నా కుటుంబమే భూపాలపల్లి. భూపాలపల్లి డెవలప్‌మెంటే నా లక్ష్యం. మళ్లీ ఆశీర్వదిస్తే రాష్ట్రంలో నంబర్‌వన్‌గా చేసేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు.

## భూకబ్జాలంటూ నిందలు..

తనపై భూకబ్జాలంటూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని గండ్ర అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, సీఎంపై పరువు నష్టం కేసు వేశానని తెలిపారు. ఎకో పార్క్ ఏర్పాటు చేసింది తానేనని, వాకర్స్ కోసం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేశానన్నారు. భూమిని కాపాడాలని కోర్టుకు వెళ్లి పోరాడిన తనపైనే భూకబ్జా ఆరోపణలు చేస్తూ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. బట్టకాల్చి మీద వేయాలని చూస్తున్నారు. నాకు భూకబ్జాలు చేయాల్సిన అవసరం లేదన్నారు. భూపాలపల్లిలో ఆధ్యాత్మిక వాతావరణం కోసం గుడి నిర్మిస్తే దాన్ని కూడా రాజకీయం చేశారని, ప్రభుత్వ భూమిలో నిర్మించిన గుడిపై కేసులు వేశారని, నిర్మాణంలో అడుగడుగునా ఇబ్బందులు పెట్టారని తెలిపారు.

## అన్ని వర్గాలను మోసం చేసిన సర్కార్

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిందని గండ్ర విమర్శించారు. ప్రభుత్వ పాలన తీరు ఎలా ఉందో సగటు రైతులే చెబుతారన్నారు. పెన్షన్, రైతు భరోసా, బీమా, ఆడబిడ్డలకు రూ.2,500, యూరియా కష్టాలు.. ఇలా ఒక్కటేమిటని, అన్ని సమస్యలేనన్నారు. అన్ని మోసాలే. ప్రజలంతా మాయ నుంచి తేరుకున్నారు. రేవంత్ సర్కార్‌ను అనస్థీషియా ఇచ్చి మళ్లీ పడుకోబెట్టే కాలం దగ్గర్లోనే ఉందని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఎమ్మెల్యే దీపం ఉండగానే సక్కబెట్టుకోవాలనే చందంగా పనిచేస్తున్నారని, తమ్ముడు, కుటుంబ సభ్యులకు వసూళ్ల కోసం శాఖలను పంచారని ఆరోపించారు. ఆయన తీరుతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

## పనికి గుర్తింపు లేకుండా పోయింది

ప్రస్తుత రాజకీయాల్లో గెలుపు, ఓటములకు పనులకు సంబంధం లేకుండా పోయిందని గండ్ర అభిప్రాయపడ్డారు. గతంలో పని చేసే వ్యక్తిని గుర్తించి ప్రజలు ఎన్నుకునేవారని, ఇప్పుడు ఎంత పని చేసినా ఓటు వేసే వరకు భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. గతంలో ప్రజలు విలువలున్న రాజకీయ నాయకులను ఎన్నుకునేవారని, ఇప్పుడు పరిస్థితి మారిపోయిందన్నారు. మళ్లీ నియోజకవర్గమంతా పాదయాత్ర చేస్తాను. జరిగిన మోసాలను ప్రజలకు వివరిస్తాను. నేను చేసిన పనులను కూడా ప్రజలకు చెబుతాను. ప్రజలతో నాకు ఉన్న అనుబంధమే నా బలం. భూపాలపల్లి అభివృద్ధి కోసం నేను చేసిన పనులను, ఇంకా చేయాల్సిన పనులను ప్రజల ముందుంచుతానని తెలిపారు.

## రిజర్వేషన్ వస్తే గండ్ర జ్యోతి బరిలో

తన భార్య గండ్ర జ్యోతి నుంచి తనకు పూర్తి మద్దతు ఉంటుందని గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. మహిళలతో ఆమెకు మంచి అనుబంధం ఉందన్నారు. మహిళా రిజర్వేషన్ వస్తే తప్పకుండా ఎమ్మెల్యే బరిలో గండ్ర జ్యోతి ఉంటారని చెప్పారు. ఇప్పటికే వరంగల్ జెడ్పీ చైర్మన్‌గా పనిచేశారని, భూపాలపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్‌గా కూడా పనిచేశారని తెలిపారు. మహిళల్లో ఆమెకు ఉన్న అనుబంధం, రాజకీయ అనుభవం ఉపయోగపడతాయని అన్నారు.

## కేటీఆర్ టీంలో గౌతమ్

తన కొడుకు గండ్ర గౌతమ్ రాజకీయ ప్రవేశం ఆయన ఇష్టమని గండ్ర తెలిపారు. ఆయన ఎప్పుడు రాజకీయాల్లోకి వచ్చినా తాను వద్దనన్నారు. తనకు నచ్చిన సమయంలో రాజకీయాల్లోకి రావచ్చని చెప్పారు. రానున్న రోజుల్లో గౌతమ్ కేటీఆర్ టీంలో ఉంటారని తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావాలి. గౌతమ్ కూడా తనకు నచ్చిన సమయంలో రాజకీయాల్లోకి వచ్చి ప్రజల కోసం పనిచేయాలని కోరుకుంటున్నని అన్నారు.

## డబ్బే రాజకీయాల్లో ప్రధాన సమస్య

చిన్నప్పటి నుంచి తమది కొంత ఉన్న కుటుంబం కావడంతో పెద్దగా ఇబ్బందులు పడలేదని గండ్ర చెప్పారు. రాజకీయాల్లో డబ్బే ప్రధాన సమస్యగా మారిందన్నారు. డబ్బు ఉంటే రాజకీయ ప్రయాణం సాఫీగా సాగుతుందని, రాజకీయం అంటే డబ్బులతో ముడిపడిన అంశంగా మారిందన్నారు. అందుకే బిజినెస్ వైపు కూడా అడుగులు వేశానని తెలిపారు. రిజర్వేషన్ కలిసి రావడంతో 2005లో తన భార్య గండ్ర జ్యోతిని వరంగల్ మేయర్‌గా చేయాలని భావించానని చెప్పారు. తనకు టికెట్లు మిస్ కావడంతో వైఎస్‌తో మాట్లాడి బరిలో నిలిచామని, కానీ గెలిచిన తర్వాత జరిగిన కుట్రలతో అదీ మిస్ అయిందన్నారు. రాజకీయాల్లో ఎదగకుండా కుట్రలు సైలెంట్‌గా చేస్తుంటారని వ్యాఖ్యానించారు.

## పరకాల గడ్డపై పుట్టి..

తాను పరకాల గడ్డపై పుట్టానని గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. పరకాలలో రెండో తరగతి వరకు చదువుకున్నానని, హన్మకొండ సెయింట్ జోసఫ్ స్కూల్‌లో పదో తరగతి వరకు చదివి, హైదరాబాద్‌లో పాలిటెక్నిక్ పూర్తి చేశానన్నారు. చిన్నప్పటి నుంచే ఉద్యోగం చేయాలనే ఆలోచన తనకు లేదని, ఏదైనా అడ్వెంచర్ చేయాలనే ఆలోచన ఉండేదన్నారు. వ్యవసాయం అంటే చిన్నప్పటి నుంచే తనకు చాలా ఇష్టమని, ఇప్పటికీ ఖాళీ సమయం దొరికితే పొలాల దగ్గరకు వెళ్తానన్నారు. వ్యవసాయ పనులన్నీ తనకు తెలుసని చెప్పారు. తమ కుటుంబానికి చిన్నప్పటి నుంచే భూములు ఉన్నాయని, అప్పట్లో కూలీలు తమ ఇంటికి వచ్చి తిండికి అడిగితే జొన్నలు ఇచ్చేవాళ్లమన్నారు. పని సీజన్‌లో వచ్చి కూలీ తీసుకోకుండా కూడా పనిచేసేవారని, అప్పట్లో ఆ నియత్ ఉండేదని గుర్తుచేశారు. ఇప్పుడు ఒకరికి తిండిపెట్టాల్సిన అవసరం కూడా లేకుండా పోయిందన్నారు.

## పాలిటెక్నిక్‌లోనే ఉద్యమాల బాట

పాలిటెక్నిక్ చదువుతున్న సమయంలోనే విద్యార్థి నాయకుడిగా పనిచేశానని గండ్ర చెప్పారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు బీటెక్ సెకండియర్‌లో అడ్మిషన్లు వచ్చేలా చేసిన పోరాటాలు తమ ఉద్యమాల వల్లే జరిగాయని చెప్పారు. ఆ ఉద్యమాల కారణంగా తాను అకాడమిక్ ఇయర్ లాస్ అయ్యానన్నారు. 'ఊ అంటే ఉద్యమాలు చేస్తున్నావు' అంటూ తనను ట్రాన్స్‌ఫర్ చేశారని తెలిపారు. తాను చదువుకున్న కాలేజీలోనే దివంగత పీజేఆర్ కూడా చదువుకున్నారని, తన దూకుడు చూసిన కాలేజీ ప్రిన్సిపాల్ 'పీజేఆర్ మన కాలేజీలోనే చదువుకున్నాడు.. ఆయన లీడర్ అయ్యాడు.. నువ్వు కూడా లీడర్ అవుతావు. తొందరపడకు' అని చెప్పేవారని గుర్తుచేశారు. ఆ మాట ఇప్పటికీ గుర్తుందని అన్నారు. ఎన్టీఆర్‌ను సీఎం పదవి నుంచి తొలగించినప్పుడు అన్యాయం జరిగిందనే ఆలోచనతో బస్సు టైర్లలో గాలి తీశామని, ఇలా ఎన్నో ఉద్యమాలు చేశామని చెప్పారు. అప్పట్లో తాను చాలా దూకుడుగా ఉండేవాడినని తెలిపారు. ఒకసారి హయగ్రీవాచారి దగ్గరకు వెళ్లినప్పుడు 'నీ అనుభవం అంతా నా వయస్సు లేదు నీకు.. ఇంత దురుసు ఎందుకు?' ..అంటూ ఆయన కన్నెర్ర చేశారని గుర్తుచేశారు.

ఇర్సడ్ల వంశీకృష్ణ,
పవర్ దినపత్రిక, డిస్ట్రిక్ట్ స్టాఫ్ ప్రతినిధి

# ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలతో డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు









## డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

(హనుమకొండ – పవర్, సెప్టెంబర్ 30):
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇన్‌చార్జ్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, 60వ డివిజన్ అధ్యక్షులు నవీన్‌తో కలిసి డివిజన్‌లోని పలు కాలనీలను సందర్శించారు.ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కాలనీల్లో పర్యటించి స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా స్థానికంగా నెలకొన్న మౌలిక వసతులు, ప్రజలకు సంబంధించిన పలు సమస్యలను ప్రజలు డాక్టర్ రామకృష్ణ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ సంబంధిత అధికారులతో మాట్లాడి వారితో కలిసి సమస్యలను తెలుసుకున్నారు . ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారి దృష్టికి కూడా సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు అందరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేస్తారని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శివ, శ్రీనివాస్, కమల్, సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

# గండి రామారం ఎత్తిపోతల ద్వారా వేలేరు మండలానికి సాగునీరు అందిస్తాం



## స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

(స్టేషన్ ఘన్‌పూర్ -- పవర్, సెప్టెంబర్ 30, 2026)
గండి రామారం ఎత్తిపోతల పథకం ద్వారా అతి త్వరలోనే వేలేరు మండలానికి గోదావరి జలాలు తీసుకువచ్చి రెండు పంటలకు సాగు నీరు అందిస్తామని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేలేరు మండలానికి చెందిన 4 గురు కల్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.4,00,464 విలువగల చెక్కులను, అలాగే 9 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ.3,49,500 విలువగల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఇటీవల జరిగిన దుండగుల దాడిలో తీవ్రంగా గాయపడి చికిత్స తీసుకొని విశ్రాంతికుంటున్న వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మురావత్ లక్ష్మణ్ నాయక్‌ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని తగిలిన గాయాలను పరిశీలించారు. నిందితులకు కఠిన శిక్ష పడే విధంగా చూస్తామని, అధైర్యపడొద్దని, ఎమ్మెల్యేగా తాను కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం పీచర గ్రామానికి చెందిన శివరాత్రి వెంకటలక్ష్మి ఇటీవల మరణించగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ తర్వాత ధర్మసాగర్ మండలం నారాయణగిరి చెందిన పింగళి మణెమ్మ ఇటీవల మరణించగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడుతున్నాయని, పేద వర్గాల గురించి ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. రాష్ట్రంలో మొదటి సంవత్సరంలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లు, ఇప్పుడు రెండో సంవత్సరంలో 2 లక్షల 50 వేల ఇళ్లు మొత్తం 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం రికార్డ్ సృష్టించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన 8 లక్షల కోట్ల అప్పుకు వడ్డీలు కడుతూ ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే 6 గ్యారెంటీల అమలులో భాగంగా అనేక కొత్త పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, ర?న్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని ఆయన వివరించారు.



## హసన్‌పర్తి పీఏసీఎస్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

(హసన్‌పర్తి -- పవర్, సెప్టెంబర్ 30, 2026)
హసన్‌పర్తి పీఏసీఎస్ సర్వసభ్య సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పీఏసీఎస్ చైర్మన్ పింగళి వెంకటరెడ్డితో పాటు నూతన పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మహాముత్తారం పోలీస్ స్టేషన్, కాటారం సర్కిల్ కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



(భూపాలపల్లి -- పవర్, సెప్టెంబర్ 30, 2026): వార్షిక తనిఖీలో భాగంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మహాముత్తారం పోలీస్ స్టేషన్ మరియు కాటారం సర్కిల్ కార్యాలయాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, ఆయుధాగారం, సీసీటీవీ కెమెరాల పనితీరు, సిబ్బంది టర్న్‌అవుట్, క్రమశిక్షణ తదితర అంశాలను ఆయన పరిశీలించి, అధికారులతో మరియు సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడారు. అధునాతన సాంకేతికతతో సమర్థవంతమైన పోలీసింగ్: జజుచీూ 2.0, ఈ-సాక్ష్య, డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ దర్యాప్తు, సోషల్ మీడియా మానిటరింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. నేర నియంత్రణకు నిరంతర నిఘా: డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని, పెండింగ్ కేసులను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యత: విజిబుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, కాటారం సీఐ నాగార్జునరావు, ముత్తారం ఎస్ఐ రమేష్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన డీఐజీ అంబర్ కిషోర్ ఝా

(భూపాలపల్లి -- పవర్, సెప్టెంబర్ 30, 2026)



కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌ను కాళేశ్వరం జోన్-1 డీఐజీ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, వివిధ రికార్డులు, జజుచీూలో ఆన్లైన్ వివరాల నమోదు, రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. అలాగే స్టేషన్ పరిధిలో నేరాలు, శాంతిభద్రతలు, గ్రామాల పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవల లక్ష్యం: ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, బాధితులు మరియు ప్రజలకు అందించే సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిరంతర నిఘా.. అప్రమత్తమైన పోలీసింగ్: రౌడీషీటర్లు, సస్పెక్ట్‌షీట్‌లో ఉన్న వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని డీఐజీ సూచించారు.





# హాట్ హాట్‌గా కపుల్

### అలియాతో రణ్‌బీర్ స్టిల్

అలియా భట్ తన భర్త, ప్రముఖ నటుడు రణ్‌బీర్ కపూర్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కొన్ని ప్రత్యేకమైన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌కు సెలబ్రిటీల నుంచి సామాన్యుల వరకు అందరినీ ఆకట్టుకునే కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు వెబ్ ప్రపంచంలో చర్చగా మారాయి. ముఖ్యంగా ఈ పోస్ట్‌లోని మొదటి ఫొటో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది.ఈ పోస్ట్‌లోని మొదటి స్లైడ్‌లో రణ్‌బీర్‌ను అలియా భట్ తన ఒడిలో కూర్చోబెట్టుకుని కాస్త గారాబంగా, ఇంకాస్త ప్రేమగా.. తమకంగా కళ్లలోకి కళ్లు పెట్టి చూస్తూ కనిపించింది. ఈ ఒక్క ఫొటో నెటిజన్లలో బిగ్ డిబేట్‌కు తెర తీసింది. 'అలియా కే పతి', 'క్యూటీస్' అంటూ అభిమానులు తమ ప్రేమను కురిపిస్తున్నారు. అసలు మొదటి ఫొటో చూశాక తాము ఆ పోస్ట్ నుంచి ముందుకు వెళ్లలేక పోతున్నామని కొందరు ఫ్యాన్స్ సరదాగా కామెంట్లు చేయడం విశేషం.



# మోడ్రన్ డ్రెస్‌లో భాగ్యం

### సింపుల్ లుక్‌తో అదుర్స్

టాలీవుడ్ యంగ్ బ్యూటీ, అందాల భామ భాగ్యశ్రీ బోర్సే తాజాగా సోషల్ మీడియాలో పంచుకున్న గ్లామరస్ ఫొటోలు ఇంటర్నెట్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. పచ్చని సేజ్-గ్రీన్ రంగు తలుపుల ముందు క్యాజువల్ స్టైల్‌లో నిలబడి ఆమె ఇచ్చిన ఫోజులు కుర్రకారును విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. సింపుల్ వైట్ మినీ డ్రెస్‌లో ఎలాంటి హంగుబాట్లు లేకుండా ఎంతో నేచురల్ గ్లోతో కనిపిస్తున్న ఈ ముద్దుగుమ్మ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తాజా ఫొటోషూట్ కోసం భాగ్యశ్రీ బోర్సే క్లాసీ అండ్ మినిమలిస్ట్ వైట్ హాల్టర్-నెక్ మినీ డ్రెస్‌ను ఎంచుకుంది. ముందు భాగంలో అసిమెట్రికల్ డ్రాప్ స్ట్రక్చర్, బాడీకాన్ సిల్హౌట్‌తో ఉన్న ఈ డ్రెస్ ఆమె అందాన్ని మరింత హైలైట్ చేస్తోంది. ఇక ఈ మోనోక్రోమ్ లుక్‌కు మ్యాచింగ్‌గా వైట్ పాయింటెడ్-టో హీల్స్, హై పోనీటెయిల్ జతచేసి ప్రసాద్ నాయక్ కెమెరాలో బంధించిన ఈ పిక్స్ అద్భుతంగా ఉన్నాయి.

# నటి పూర్ణ మెరూన్ థ్రిల్

- ముదురు ఎరుపు రంగు డ్రెస్‌లో అందాల విందు
- స్టైలిష్ లుక్‌లో మెరిసిన నటి



తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన నటి పూర్ణ మరోసారి తన అందంతో సోషల్ మీడియాలో సందడి చేశారు. సినిమాలతో పాటు బుల్లితెరపై కూడా తనదైన ముద్ర వేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. ముదురు ఎరుపు రంగు డ్రెస్‌లో పూర్ణ దిగిన ఫొటోలను తన సోషల్ మీడియా ఖాతాలో అభిమానులతో పంచుకున్నారు. ఈ ఫొటోల్లో ఆమె స్టైలిష్‌గా, గ్లామరస్‌గా కనిపిస్తూ ఫొటోలకు పోజులిచ్చారు. డ్రెస్‌కు తగ్గట్టుగా ఆమె లుక్, యాక్సెసరీస్‌తో మరింత ఆకర్షణీయంగా కనిపించారు. ప్రస్తుతం పూర్ణ షేర్ చేసిన ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అభిమానులు, నెటిజన్లు ఆమె లుక్‌ను ప్రశంసిస్తూ కామెంట్లు చేస్తున్నారు. ఫొటోలను లైక్ చేస్తూ షేర్ చేస్తున్నారు.

### వైవిధ్యమైన పాత్రలతో

పూర్ణ తెలుగు, తమిళ, మలయాళ చిత్రాల్లో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కథానాయికగా, కీలక పాత్రల్లోనూ నటించిన ఆమె.. విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించారు. సినిమాలతో పాటు టెలివిజన్ కార్యక్రమాల్లోనూ కనిపిస్తూ అభిమానులకు మరింత చేరువయ్యారు. తాజా ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాలో తన అందంతో సందడి చేసిన పూర్ణ.. అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నారు.

# ప్రియాంక జవాల్కర్ పింక్ సోయగాలు

- పలుచని పింక్ చీరలో క్యూట్ లుక్
- సింపుల్‌గా, అందంగా మెరిసిన హీరోయిన్
- సోషల్ మీడియాలో వైరల్‌గా ఫొటోలు

హీరోయిన్ ప్రియాంక జవాల్కర్ సోషల్ మీడియాలో మరోసారి సందడి చేస్తున్నారు. తాజాగా పలుచని పింక్ రంగు చీరలో దిగిన పలు ఫొటోలను ఆమె తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. సింపుల్ లుక్‌లో క్యూట్‌గా కనిపిస్తున్న ఈ ఫొటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. పింక్ చీరలో ప్రియాంక ఎంతో అందంగా కనిపించారు. చీరకు తగ్గట్టుగా సింపుల్ జ్యువెలరీ, మినిమల్ మేకప్‌తో సహజమైన అందాన్ని ప్రదర్శించారు. కెమెరా వైపు చూస్తూ, చిరునవ్వులు చిందిస్తూ ఆమె ఇచ్చిన పోజులు ఫొటోలకు మరింత ఆకర్షణను తీసుకొచ్చాయి. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. అభిమానులు, నెటిజన్లు ప్రియాంక లుక్‌ను ప్రశంసిస్తూ కామెంట్లు చేస్తున్నారు. ట్రెడిషనల్ లుక్‌లో మరింత క్యూట్‌గా ఉన్నారంటూ పలువురు స్పందిస్తున్నారు.

### సినిమాలతో గుర్తింపు

ప్రియాంక జవాల్కర్ 'టాక్సీవాలా' సినిమాతో హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అనంతరం పలు తెలుగు చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ తన ఫొటోలు, సినిమా అప్‌డేట్స్‌ను అభిమానులతో పం





# మెగా డాటర్ పింక్ మ్యాజిక్

### సంప్రదాయ లుక్‌లో ఆకట్టుకున్న నిహారిక

మెగా డాటర్ నిహారిక కొణిదెల సోషల్ మీడియాలో మరోసారి సందడి చేస్తున్నారు. ఎప్పటికప్పుడు తనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను అభిమానులతో పంచుకునే నిహారిక.. తాజాగా పింక్ కలర్ చీరలో దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. పింక్ రంగు చీరలో నిహారిక ఎంతో అందంగా కనిపిస్తున్నారు. సింపుల్‌గా, సాంప్రదాయబద్ధమైన లుక్‌లో కెమెరాకు పోజులిస్తూ ఆకట్టుకున్నారు. చీరకు తగ్గట్టుగా నగలు, మేకప్‌తో ఆమె లుక్ మరింత ప్రత్యేకంగా కనిపించింది. చిరునవ్వులు చిందిస్తూ ఫొటోలకు పోజులిచ్చిన నిహారికను చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు.

### అందంగా ఉన్నారంటూ కామెంట్లు

నిహారిక తాజా ఫొటోలను చూసిన నెటిజన్లు ప్రశంసలతో కామెంట్లు చేస్తున్నారు. పింక్ శారీలో చాలా అందంగా ఉన్నారంటూ పలువురు కామెంట్లు చేయగా.. మరికొందరు ట్రెడిషనల్ లుక్‌లో మరింత ఆకట్టుకుంటున్నారంటూ స్పందిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ అవుతున్నాయి.

# ఎమరాల్డ్ శారీలో మెరుపులు

**పెళ్లి వేడుకలో కల్యాణి పిక్స్**

టాలెంటెడ్ బ్యూటీ కల్యాణి ప్రియదర్శన్ తాజాగా పంచుకున్న ట్రెడిషనల్ ఫొటోలు సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. ప్రముఖ నటి అహనా కృష్ణ వివాహ వేడుకకు హాజరైన కల్యాణి, ఎమరాల్డ్ గ్రీన్ పీకాక్‌లోటస్ చీరలో అచ్చం రాజకుమారిలా మెరిసిపోయి అందరి దృష్టిని ఆకర్షించింది. సాంప్రదాయ బంధేజ్ ప్రింట్స్, గోల్డెన్ జరీ వర్క్‌తో ఉన్న ఈ రాయల్ లుక్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతూ ఫ్యాన్స్ మనసులను కొల్లగొడుతోంది. ఈ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ కోసం కల్యాణి ప్రియదర్శన్ ప్రముఖ డిజైనర్ లేబుల్ 'పింక్ సిటీ బై సరిక'కు చెందిన ఎమరాల్డ్ గ్రీన్ సిల్క్ చీరను ఎంచుకుంది. చీర శరీరంపై ట్రెడిషనల్ బంధేజ్‌ఇన్‌స్పైర్డ్ ప్రింట్స్, భారీ బార్డర్‌పై నెమళ్లు, తామర పూల ఎంబ్రాయిడరీ వర్క్ ఆమెకు అద్భుతమైన గ్రేస్‌ను తెచ్చిపెట్టాయి. ఈ సింపుల్ అండ్ క్లాసీ లుక్ చూసిన అభిమానులు 'కల్యాణి క్వీన్', 'బ్యూటిఫుల్' అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

